
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
ఆదివారం 22
డిసెంబర్ 2024



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



# విద్యాబోధన బంద్

**విద్యార్థినుల భవిష్యత్తుపై ప్రభావం**
**కస్తూర్బా పాఠశాలల్లో పక్షం రోజులకుపైగా సమ్మె చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది**
**దగ్గర పడుతున్న పరీక్షలు..**
**ఆందోళనలో విద్యార్థినులు**
**చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలల్లో చదువులు స్తంభించాయి. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో(కేజీబీవీ) బోధన, బోధనేతర సిబ్బంది చేస్తున్న సమ్మె కొనసాగుతూనే ఉంది. దీంతో పక్షం రోజులకు పైనే విద్యార్థినులు చదువులకు దూరమయ్యారు. వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. అయితే విద్యాశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ వాటిని వద్దని.. తమ ఉపాధ్యాయులే తమకు కావాలని విద్యార్థినులు కోరుతున్నారు. లక్షల్లో జీతాలు తీసుకునే ఉపాధ్యాయుల కంటే ఎక్కువ గంటలు పనిచేస్తూ, చాలీచాలని జీతాలతో నైట్ డ్యూటీలు, స్టడీ అవర్స్, ఆడిట్లు, టెండర్లు, హాస్టళ్ల నిర్వహణ, 24 గంటలూ విద్యార్థినుల పర్యవేక్షణతో కేజీబీవీల్లో పనిచేసే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు రెగ్యులర్ వాళ్ల కంటే ఎక్కువ కష్టపడుతున్నా వారిలో నాలుగోవంతు కూడా జీతాలు తీసుకోలేకపోతున్నారు. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా తాత్సారం చేస్తుండడంతో విద్యార్థినుల భవిష్యత్తుపై ప్రభావం పడనున్నది.



# అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి

**-అఖిలపక్షం**

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం మధిర కాంగ్రెస్ ఆఫీసు నందు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ అమిషాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫు చేయాలని, ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా రేపు మధ్యలో తెలంగాణ విగ్రహం నుండి మధిర మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు ఉదయం 10గంటలకు నిరసన క్రామం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు సంబంధించిన వారు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులుఅద్దంకి రవికుమార్, రామారావు, జాంగిర్ శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిరసన



## మాదాపూర్‌లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మాదాపూర్ లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఈ ఘటన జరిగింది. శనివారం ఉదయం ఆరు గంటలకు మాదాపూర్ ప్రాంతంలో సత్వ కంపెనీ భవనంలోని నాలుగు, ఐదవ అంతస్తుల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.పొగ మెల్ల మెల్లగా బయటకు రావడంతో ఏం జరిగిందో తెలీక అందులోవున్న సిబ్బంది భయంతో బయటకు పరుగులు పెట్టారు. వెంటనే ఫైర్ ఇంజన్లకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పే పనిలో నిగమ్నమయ్యారు.గంటన్నర తర్వాత మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం గానీ, ఎవరు గాయపడ లేదని అగ్నిమాపక అధికారి తెలిపారు. ప్రమాదం జరిగిన సమీపంలో టెక్కీ కంపెనీ ఉండడంతో ఉద్యోగులను అధికారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ఆర్జీవీకి ఫైబర్ నెట్ షాక్

**విజయవాడ :** రామ్ గోపాల్ వర్మకు మరో షాక్ తగిలింది. ఆయన వ్యూహం సినిమా తీసి ఫైబర్ నెట్ లో విడుదల చేశారు. అందు కోసం రూ. కోటి పదిహేను లక్షల రూపాయలు తీసుకున్నారు. ఆ మొత్తం తిరిగి పన్నెండు శాతం వడ్డీతో తిరిగి ఇచ్చేయాలని ఫైబర్ నెట్ నోటీసులు జారీ చేసింది. అసలు వ్యూస్ లేకపోయినా డబ్బులు తీసుకున్నారని నోటీసుల్లో తెలిపింది.రామ్ గోపాల్ వర్మ గత ఎన్నికలకు ముందు దాసరి కిరణ్ కుమార్ అనే నిర్మాత పెట్టుబడి పెడితే.. రెండు సినిమాలు తీశారు. రెండూ జగన్మోహన్ రెడ్డి ఎలా ఎదిగారు..ఎంత గొప్ప వ్యక్తి అన్నది చూపించడానికేనని ప్రకటించారు. వ్యూహం, శపథం అనే పేర్లతో ఈ సినిమాలు తీశారు. మొదటగా వ్యూహం రిలీజ్ చేశారు. థియేటర్లలో పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.అయితే దాన్ని ఫైబర్ నెట్ లో రిలీజ్ చేశారు.దానికి తగ్గ ఒప్పందాలేమిటో కూడా బయటపెట్టలేదు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ..ఫైబర్ నెట్ లెక్కలు చూసినప్పుడు అసలు విషయం బయటపడింది.ఫైబర్ నెట్ లో రిలీజ్ చేసినప్పుడు ఒక్క వ్యూకి రూ.వంద ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారని మొత్తంగా 1800 వ్యూస్ల కూడా లేకపో?యనా.. రూ. కోటి పదిహేను లక్షలకుపైగా చెల్లించారని రెండురోజుల కిందట నిర్వహించిన ప్రెస్ మీట్ ఫైబర్ నెట్ కొత్త చైర్మన్ జీ వీ రెడ్డి ప్రకటించారు. తదుపరి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఆర్జీవీపై కేసులు పెడతారేమోనని అనుకున్నారు. అయితే అనూహ్యంగా ప్రభుత్వం నుంచి అక్రమంగా తీసుకున్న డబ్బులను పదిహేను రోజుల్లోగా పన్నెండు శాతం వడ్డీతో చెల్లించాలని ఆదేశించడం ఆసక్తికరకంగా మారింది. వ్యూహం, శపథం సినిమాలను తీసింది దాసరి కిరణ్ కుమార్ అయితే ఆర్జీవీకి ఎందుకు డబ్బులు చెల్లించారన్నది కూడా విచారణ చేసే అవకాశం ఉంది. మొదట ప్రజాధనం రికవరీ చేయించుకుని..తర్వాత ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి కేసులు పెట్టే అవకాశాలు ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఆర్జీవీకి ఇంకా పెద్ద మొత్తంలో నగదు ముట్టిందని అది ఏ డిపార్టుమెంట్ నుంచి ముట్టిందో ఆరా తీస్తున్నామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియాకేసుల్లో ఆర్జీవీపై కేసులు నమోదయ్యాయి.ఆయన కోర్టుకెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆనయ సోషల్ మీడియా ద్వారా తెలుగుదేశం,జనసేన నేతలపై అభ్యంతరకంగా ప్రచారం చేశారు.ఈ అంశంపై ఆయా పార్టీల కార్యకర్తలుల చాలా చోట్ల ఫిర్యాదులు చేశారు.ఇప్పుడు ప్రభుత్వ సొమ్ము అక్రమంగా పొందడంపై విచారణ ప్రారంభమయింది

## ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచిపోయే నాయకుడు జగన్ మోహన్ రెడ్డి

**బద్వేలు :** మాజీ ముఖ్యమంత్రి, వై.యస్. ఆర్.పార్టీ అధ్యక్షుడు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం బద్వేల్ లో ఘనంగా జరిగాయి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.దాసరి సుధ నెల్లూరు రోడ్డు లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నందు పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని పేదలకు మంచి చేసేందుకు ఇంక శక్తి ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థించడం జరిగింది ఆ తర్వాత సిద్ధవటం రోడ్డు లోని శాలోమ్ అనాథశ్రమం నందు కేక్ కట్టింగ్ చేసి అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జగనన్న 5 సంవత్సరాలు పరిపాలన ఒక స్వర్ణ యుగం లాంటిది అని,రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు కుల మత బేధం లేకుండా పార్టీలతికంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగింది అని తెలిపారు.ప్రజల వద్ద కే పరిపాలనను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఒక గొప్ప నాయకుడు అని కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ కూడా చైర్మన్ గురుమోహన్, పార్టీ సగర విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు శ్రీను,మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి,జిల్లా కార్యదర్శి శ్రీ యద్దారెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాయికృష్ణ, మాజీ మునిసిపల్ చైర్మన్ మునెయ్య,సీనియర్ నాయకులు పోలి రెడ్డి,పుత్తా శ్రీరాములు, కేశవ రెడ్డి ఆయా వార్డు కౌన్సిలర్స్ మరియు ఇన్చార్జి లు శివయ్య,బాబు,నాగేశ్వర్ రావు,సత్యం,మౌలాలి,చెన్నకృష్ణ రెడ్డి,రఘు రామ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చెరువులో మునిగి తల్లి, కొడుకు, కూతురు మృతి

**మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలో విషాదం నెలకొంది. ప్రమాదవశాత్తు చెరువులో మునిగి తల్లి ఇద్దరు పిల్లలు మృతి చెందారు. నవాబ్ పేట మండలం పోమాల గ్రామంలో చెందిన సరోజ అనే మహిళ తన కొడుకు ఇద్దరు కూతుళ్ళతో కలిసి చెరువులో బట్టలు వుతకడానికి వెళ్ళగా పిల్లలు చెరువులో ఆడుకుంటున్న సమయంలో మునిగిపోతున్నట్టుగా గమనించిన తల్లి కాపాడే ప్రయత్నంలో తల్లి, కొడుకు, కూతురు నీళ్లలో మునిగి చనిపోయారు. పెద్ద కూతురు ప్రాణాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు.

## డయల్ 100 కాల్స్ పై ఆలసత్వం వద్దు

**సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి 2023, 2024 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. 2023 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. గర్ల్స్, ఉమెన్ మిస్సింగ్ కేసులలో దరఖాస్తు రాగానే వెంటనే కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి, వెంటనే ట్రేస్ ఔట్ చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసులలో ఎలాంటి అలసత్వం వహించవద్దు. సిఈ ఐఆర్ లో ట్రేస్ అవుట్ అయినా మొబైల్ ఫోన్లను వెంటనే రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించాలని సూచించారు. యంఒ అపెండర్స్, సస్పెక్టు, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దని అన్నారు.
నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యూ ఎస్, సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో కేసులలో ఉన్న క్రైమ్ వెహికల్ కోర్టులో కేసు డిస్పోజల్ కాగానే వెంటనే సంబంధిత యజమానికి అందజేయాలని సూచించారు. వాహనాలు అప్పగించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, అభయ యాప్, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసిపి మధు, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఏసీపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ కమలాకర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, తొగుట సీఐ లతీఫ్, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధన బంద్

ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలల్లో చదువులు స్తంభించాయి. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో(కేజీబీవీ) బోధన, బోధనేతర సిబ్బంది చేస్తున్న సమ్మె కొనసాగుతూనే ఉంది. దీంతో పక్షం రోజులకు పైనే విద్యార్థినులు చదువులకు దూరమయ్యారు. వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. అయితే విద్యాశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ వాటిని వద్దని.. తమ ఉపాధ్యాయులే తమకు కావాలని విద్యార్థినులు కోరుతున్నారు. లక్షల్లో జీతాలు తీసుకునే ఉపాధ్యాయుల కంటే ఎక్కువ గంటలు పనిచేస్తూ, చాలీచాలని జీతాలతో నైట్ డ్యూటీలు, స్టడీ అవర్స్, ఆడిట్లు, టెండర్లు, హాస్టళ్ల నిర్వహణ, 24 గంటలూ విద్యార్థినుల పర్యవేక్షణతో కేజీబీవీల్లో పనిచేసే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు రెగ్యులర్ వాళ్ల కంటే ఎక్కువ కష్టపడుతున్నా వారిలో నాలుగోవంతు కూడా జీతాలు తీసుకోలేకపోతున్నారు. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా తాత్సారం చేస్తుండడంతో విద్యార్థినుల భవిష్యత్తుపై ప్రభావం పడనున్నది.
పాఠశాల మానేసిన విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన కేజీబీవీల్లో ఒకప్పుడు తరగతుల్లో ఖాళీలు ఉండేవి.. కానీ.. నేడు ఉన్న సీట్ల కంటే మూడు, నాలుగు రెట్లు దరఖాస్తులు రావడం అక్కడి విద్యాబోధన, నిర్వహణకు నిదర్శనం. ప్రత్యేకంగా పేదరికంలో ఉన్న విద్యార్థినులు, తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రాధాన్యతను ఇస్తూ ఎలాంటి ఎంట్రన్స్ లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల్లో మంచి గురుకుల రెసిడెన్షియల్ స్కూళ్లకు పోటీగా ఫలితాలు రావడం విశేషం. కేజీబీవీల్లో పనిచేస్తున్న సిబ్బంది జీతాలు కూడా తక్కువగా ఉన్నాయి..
తమ జీతాలు పెంచాలనే ప్రధాన డిమాండ్‌లతోపాటు మరికొన్ని సమస్యలతో ఈ నెల 6 నుంచి ఆందోళనబాట పట్టారు. 17 రోజులుగా పాఠశాలల్లో బోధన బంద్ పెట్టి ఆందోళనకు దిగారు. ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న సిబ్బంది, కేజీబీవీల ఉపాధ్యాయినుల పరిస్థితి జీతాల విషయంలో ఘోరంగా ఉంది. ప్రభుత్వం వచ్చాక జీతాలు పెంచుతామన్న హామీ నెరవేర్చాలని సమ్మెలో పాల్గొన్న వారు కోరుతున్నారు. కూసుమంచి మండలంలో కస్తూర్బా గురుకుల పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది చేస్తున్న నేపథ్యంలో డీఈవో సోమశేఖర శర్మ ఆదేశాల మేరకు ఎంఈవో వీరస్వామి ప్రతిరోజు పాఠశాలను సందర్శిస్తూ.. విద్యార్థినుల చదువులకు ఆటంకం కలగకుండా చూస్తున్నారు.

### మా టీచర్లు మాకే కావాలి..

ఉపాధ్యాయులు లేని కారణంగా చదువులు కుంటుపడుతుండడంతో విద్యాశాఖ అధికారులు ఇతర పాఠశాలల్లో పనిచేసే బోధనా సిబ్బందిని ఇక్కడికి పంపిస్తున్నప్పటికీ విద్యార్థినులు మాత్రం తమ టీచర్లు తమకే కావాలంటూ పట్టుబడుతున్నారు. కూసుమంచి మండలం గట్టుసింగారం కేజీబీవీలో విద్యార్థునులు భోజన విరామ సమయంలో ప్లకార్డులు ప్రదర్శించి కొద్దిసేపు ఆందోళన చేశారు. టెన్త్, ఇంటర్ పరీక్షలకు సమయం దగ్గరపడడంతోపాటు జనవరిలో సంక్రాంతి సెలవులు రావడంతో సెలవులు పోను.. ఇంకా మరో 50 రోజులే పరీక్షలకు సమయం ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేజీబీవీల్లో సుమారు వెయ్యి మంది వరకు టెన్త్ విద్యార్థినులు, 15 వందల మంది వరకు వివిధ గ్రూపుల్లో ఇంటర్ విద్యార్థినులు చదువుతున్నారు.

### కేజీబీవీల వివరాలు

ఖమ్మం జిల్లాలో 14, భద్రాద్రి కొత్తగూడెంలో 14 పాఠశాలలు
ఖమ్మంలో 360, భద్రాద్రిలో 335 మంది బోధన, బోధనేతర సిబ్బంది
ఖమ్మంలో 4,500 మంది, భద్రాద్రిలో 3,702 మంది విద్యార్థినులు

## గిరిజన గురుకులంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "చిన్నారులతో ముచ్చట్లు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం మండలం స్థానిక గిరిజన లిలి గురుకుల ప్రతిభా పాఠశాలలో ఖమ్మం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు "చిన్నారి"కార్యక్రమం లో భాగంగా "చిన్నారులతో ముచ్చట్లు" అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ప్రతినిధి సరికొండ శ్రీలక్ష్మి విద్యార్థులకు బాల్య వివాహాలు,మంచి స్పర్శ -చెడు స్పర్శ, మాదకద్రవ్యాల నివారణ, చిన్నపిల్లల అక్రమ రవాణా, వయస్సు రీత్యా శరీరంలో వచ్చే మార్పులు, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు, ఇంటర్నెట్ దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు ఇటువంటి అంశాలపై ఎటువంటి ఫిర్యాదులైనా 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ మిట్టపల్లి నరసింహ రావు మాలోతు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం





సత్తుపల్లి డిసెంబర్21 ప్రజా జ్యోతి.

భారతజాతి గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని స్థానిక కేదార్ గౌతమ్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించిన సుమారు 450 రకాలైనటువంటి ప్రాజెక్ట్ ను రూపొందించి, ప్రదర్శన నిర్వహించారు.దీనిలో గణితంలో ఉన్నటువంటి అనేక రకాల పద్ధతులు, మేలుకువలు, టెక్నిక్స్ రూపొందించి వచ్చినటువంటి ఆహ్వానితులను అలరించారు.గణిత సబ్జెక్టులో పట్టు సాధిస్తే మిగతా అన్ని సబ్జెక్టు మీద పట్టు సాధించవచ్చని,ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ ఎస్. కిరణ్ కుమార్ తెలియజేశారు.విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు,పాల్గొని విజయవంతం చేశారు.

# త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్ లో భాగంగా ఈరోజు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగరస్ సిద్ధాంతాన్ని వివరిస్తూ, వర్గములను వర్గమూలాలను, ఘన దీర్ఘ సమీకరణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాంబాబు, నవీన్ గార్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు. ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు, ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి









త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి

-అఖిలపక్షం

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం మధిర కాంగ్రెస్ ఆఫీసు నందు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ అమిషాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని, ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా రేపు మధ్యలో తెలంగాణ విగ్రహం నుండి మధిర మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు ఉదయం 10గంటలకు నిరసన క్రమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు సంబంధించిన వారు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులుఅద్దంకి రవికుమార్, రామారావు, జాంగిర్ శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వరమాధురి కల్చరల్ యూనిట్ - ఖమ్మం ఆధ్వర్యంలో జరిగే సినీ సంగీత విభావరిని విజయవంతం చేయండి

- సంస్థ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ - ఖమ్మం వారి ఆధ్వర్యంలో నేడు అనగా ఆదివారం సాయంత్రం 6 గం.కు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సినీ సంగీత విభావరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాని కార్యదర్శి మెంతబ శ్రీశైలం , డాక్టర్ సంబారి కనకదుర్గ (ఎంఎబిఈడి ) , అడ్వకేట్ జిల్లా లక్ష్మీనారాయణ , నెలనెలా వెన్నెల శ్రీ సుబ్రహ్మణ్యం కుమార్ లను ఆహ్వానించడం జరిగిందని సంస్థ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు శనివారం జరిగిన సమావేశంలో తెలిపారు . ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు ఆదిరాజు పురుషోత్తం , రెల్లి పున్నయ్య , ఎస్వీ రమణ , ఆకుల గణపతి రాజు , సత్యానందం , ప్రకాష్ , వంజా మాలతి , సుధారాణి , శ్రీదేవి ల చే చక్కని సుమధురమైన ఘంటసాల సినీ గీతాలు ఆలపించబడతాయని తెలిపారు . కావున కళాభిమానులు , కళాపోషకులు , ఘంటసాల ఫాలోవర్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు
.

# -కారేపల్లి విద్వాన్ హైస్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కారేపల్లి డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో గల విద్వాన్ హై స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ పాల్ రాజ్ హాజరు అయినారు . ఈ సందర్భంగా విద్వాన్ ప్రిన్సిపాల్ జేమ్స్ చాకో, పాస్టర్ పాల్ రాజ్ వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించారు.క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు సూచించారు. అలాగే కరుణామయుడైన యేసు ప్రభువు లోక రక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించాడని వారు తెలిపారు.మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తు అని వారు కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా యేసు పుట్టిన రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోశిబా, గిఫ్టి,వినోదు,అనూప్, రోజా, రేణుక, సుభద్ర, స్వరూప, స్వప్న, శ్రీజ, మహేశ్వరి, స్మిత, చించు, రజిని తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీడీవో కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**కారేపల్లి డిసెంబర్ 21 , ప్రజా జ్యోతి :**
సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జి .సురేందర్, ఎంపీ ఓ, రవీంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు సూచించారు. అలాగే కరుణామయుడైన యేసు ప్రభువు లోక రక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించాడని తెలిపారు.మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తును వ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘంఅధ్యక్షుడు- గుగులోతు



నెహ్రూ,ప్రధాన కార్యదర్శిమూడు హరి,ఉపాధ్యక్షులు-మద్దెల వెంకటేష్, కొండపల్లిఅనిల్ కుమార్, రామకృష్ణ ,ప్రశాంత్, సురేందర్ ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పాలేరు డిసెంబర్21 ప్రజా జ్యోతి**
పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ గారు కూసుమంచి



నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిరసన

- సమ్మె చేస్తున్న ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి మధ్య నలిగిపోతున్న విద్యార్థులు
-చదువుకు దూరం అవుతున్న కేజీబీవీ విద్యార్థులు
-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్
-ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :**
ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రం లో స్థానిక కేజీబీవీ పాఠశాల ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని సమ్మె సందర్భంగా విద్యార్థులకు బోధన అందడం లేదు, గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారికి పేస్కేల్ వేతనం పెంచాలని జీవిత బీమా అందించాలని పలు డిమాండ్ల పైన వారు సమ్మె చేస్తున్న సందర్భంలో కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల విధులకు హాజరు కాకపోవడం వలన విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారింది ఈ క్రమంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు,




రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి విద్యార్థులు నలిగిపోతున్నారు పదవ తరగతి విద్యార్థులకు యాన్యువల్ ఎగ్జామ్ టైం టేబుల్ కూడా వచ్చింది కానీ విద్యార్థులకు పూర్తిగా సబ్జెక్టు కంప్లీట్ కావట్లేదు విద్యార్థులు చాలా సతమతమవుతున్న పరిస్థితుల్ని తక్షణమేఅరికట్టి విద్యార్థులకు, కేజీబీవీ లో బోధన చేస్తున్నటువంటి టీచర్స్ లకు న్యాయం కల్పించకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్, మండల నాయకులు జగన్, మనోజ్, నాగరాజు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 25 నుంచి జనవరి 9 వరకు రైళ్ల రాకపోకలకు అంతరాయం

**-పలు రైళ్ల రద్దు-మరికొన్ని పాక్షికంగా రద్దు**

మధిర ఆర్సి ప్రజా జ్యోతి
కాజీపేట-కొండపల్లి సెక్షన్‌లోని మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద మూడో రైల్వే లైను నిర్మాణంలో భాగంగా చేపట్టనున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నడిచే పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేయగా ఇంకొన్నింటిని దారి మళ్లించింది. ఈ మేరకు అన్ని రైల్వేస్టేషన్లకు ఉత్తర్వులు పంపింది. ఈ నెల 25 నుంచి జనవరి 9 వరకు పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగనుంది.రద్దయిన రైళ్లు: డిసెంబరు 25-జనవరి 9 మధ్య.. కాజీపేట-డోర్నకల్ మెమూ(07753), డోర్నకల్-కాజీపేట మెమూ(07754), డోర్నకల్-విజయవాడ మెమూ(07755), విజయవాడ-డోర్నకల్ మెమూ(07756), విజయవాడ-భద్రాచలం రోడ్డు మెమూ(07979), భద్రాచలం రోడ్డు-విజయవాడ మెమూ(07278) డిసెంబరు 28, 29, జనవరి 02, 05, 07, 08, 09 తేదీల్లో.. నంబరు 12705 గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, నం.12706 సికింద్రాబాద్-గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్. డిసెంబరు 27, జనవరి 01, 04, 07, 08, 09 తేదీల్లో.. నంబరు 12713 విజయవాడ-సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్, నం.12714 సికింద్రాబాద్-విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దయ్యాయి.పాక్షికంగా రద్దు: డిసెంబరు 27- జనవరి 09 మధ్య... నంబరు 17201 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ గుంటూరు-కాజీపేట, నం.17202 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కాజీపేట-గుంటూరు రైలును రద్దు చేసింది. దూర ప్రాంతాల మధ్య నడిచే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించింది. జనవరి 07, 08, 09 తేదీల్లో నంబరు 20834 విశాఖపట్నం వందేభారత్ రైలు, డిసెంబరు 27, 28, జనవరి 01, 04, 06, 07, 08 తేదీల్లో నం.17406 ఆదిలాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలును రీ-షెడ్యూల్ చేశారు.

# పైనంపల్లి లో శివ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో శనివారం ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని దమ్మాయిగూడెం శివ గురుస్వామి ఆధ్వర్యం లో శ్రీనివాసరావు గురుస్వామితో కలిసి 41 రోజులు మండల కాలం దీక్ష పూర్తి చేసుకుని ఈరోజు ఇరుముడి కార్యక్రమాన్ని జరిపించుకొని శబరిమల యాత్రకు బయలుదేరినా రు ఈ కార్యక్రమంలో 41 రోజు లు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మాలధారణ చేసి ఆ మండల కాల పూజ నిర్వహించుకుని ఇరుము డితో తమ బంధువార సమేతం అందరి సమక్షంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని ఇక్కడ నుండి సాయంత్రం 6 గంటలకు శబరిమల యాత్ర బయలుదేరినారు గ్రామ ప్రజలందరి సహకారంతో 41 రోజులు దీక్ష కాలం పూర్తి చేసుకొని ఆ హరిహర పుత్రుని సేవించుకొని తనివి తీర దర్శించుకోవడానికి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్. భీమి రెడ్డి. శ్రీనివాసరెడ్డి





పాలేరు డిసెంబర్21 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి తో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ అంతర్గత సీసీ రోడ్ల పనులు సోమవారం ప్రారంభమైయ్యాయి. ఈ గ్రామంలో రూ. 20లక్షలు మంజూరు కాగా, అట్టి రోడ్లకు మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వర్యులు గ్రామాల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించారని, తద్వారా గ్రామాలు, తండాల్లో సీసీ, డ్రైనేజీలు పనులతో గ్రామపంచాయతీలు అభివృద్ధి దశలో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, వీరారెడ్డి, నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**-సిపిఎం, సిపిఐ, ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్, బీఎస్పీ, టిఆర్ఎస్, సిపిఐ, ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల డిమాండ్**



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :**

పార్లమెంటులో అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మినిస్టర్ అమీషా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ, ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్, బీఎస్పీ, టిఆర్ఎస్, సిపిఐ, ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అమీషా హోమ్ మినిస్టర్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు అమిత్ షాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ ప్రజా పొంద మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు బీఎస్పీ జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్ బి ఆర్ ఎస్ మండల నాయకులు గంట కృష్ణ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోమ్ మినిస్టర్ అమీషా వెంటనే పదవికి రాజీనామా చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు అమిత్ షా తన మనువాద సిద్ధాంతాన్ని బయట పెట్టాడని రాజ్యాంగాన్ని మార్చాలని చేసే కుట్రలో భాగంగా తన ఆలోచనను బయటపెట్టాడని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు తిరగబడవలసి వస్తుందని వారు హెచ్చరించారు అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, తుళ్లూరు నాగేశ్వరరావు, వర్షపొంగు వీరన్న, తంగెళ్ల రమేష్, నెరుసుల వెంకటేష్, దాసరి మహేందర్, దొడ్డ లింగస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రె పార్టీ వీరస్వామి, దుర్గా, రాములు, అల్లి యశోద, నందిపాటి రామకృష్ణ, పూలపొంగు ముత్తయ్య, పప్పుల ప్రసాద్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం

**పాలేరు డిశంబర్ 21 ప్రజా జ్యోతి**



అన్నదమ్ముల గొడవలో అన్నపై తమ్ముడు అతని బార్య దాడి చేయగా మనస్తాపానికి గురైన అన్న పురుగుల మందు తాగిన సంఘటన శనివారం లింగారం తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్న వడ్త్యా నగేష్ , తమ్ముడు రమేష్ (36) ఇంటి స్థలం వద్ద గొడవపడ్డారు. రమేష్ అతని బార్య దివ్య, కలసి నాగేశ్వరరావు ను అతని బార్య శైలజ ను కొట్టారు. దీంతో మనస్థాపానికి గురైన నాగేశ్వరరావు తమ్ముడు రమేష్ ఇంటి వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ప్రధమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు కొట్లాటకు ఆస్తి తగాదాలే కారణమని నాగేశ్వరరావు భార్య శైలజ, ఎస్ఐ నాగరాజు తెలిపారు. తన భర్తను మరిది రమేష్, భార్య దివ్య, మామ సోమ్లు, అత్త పూలి కొట్టడంవల్లే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని శైలజ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అందిన సమాచారంతో కూసుమంచి పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



పాలేరు డిసెంబర్21 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను నమోదు చేసే ఇంటింటా సర్వే కార్యక్రమం వేగంగా సాగుతున్నది. గత వారం రోజులుగా సర్వే కొనసాగుతుండగా జీళ్ళచెరువు కొత్త బజార్ లో జీళ్ళచెరువు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ కోటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమక్షంలో సర్వే కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఇందిరమ్మ యాప్ ఏర్పాటు చేయగా, ఆ యాప్ లో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసేందుకు గాను ఇంటింట సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. లబ్ధిదారులు తమ వివరాలను చెబుతుండగా పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ యాప్ లో నమోదు చేస్తున్నారు. జీళ్ళచెరువులో ప్రజా పాలనలో మొత్తం 790మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారి ప్రతి ఒక్కరి ఇంటికి పంచాయతీ కార్యదర్శి రాజేష్ వెళ్ళి వివరాలను ఇందిరమ్మ యాప్ లో నమోదు చేస్తున్నారు. జీళ్ళచెరువు గ్రామ పంచాయతీ లో ప్రజాపాలనలో మొత్తం 790 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 300ఇండ్లలో సర్వే చేయగా 40శాతం సర్వే పూర్తి అయినట్లు పంచాయతీ కార్యదర్శి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఐతగాని వెంకటరమణ, తమ్మరబోయిన శైలజ, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ముద్రబోయిన వెంకటనర్సయ్య, బాలబోయిన శ్రీనివాస్, సిబ్బంది గోపి రమేష్, బాలబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



తిరుమలాయపాలెం, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :

ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు నందు ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ వారి సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వారు ధ్యాన ప్రక్రియ నిర్వహించారు. ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు ప్రస్తుత పరిస్థితులలో ధ్యాన అవసరాన్ని సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి ఐ ఈ ఓ రవిబాబు, రోటరీ క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం కోఆర్డినేటర్ వెంకట, తమ బృందంతో పాల్గొన్నారు కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల, పాఠశాల విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారు. ధ్యానంలో పాల్గొన్న వారందరికీ ఎన్ ఎస్ ఎస్ పి ఓ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.